

# బీన్ బ్యాగ్

*ఈ ట్యుటోరియల్‌లో మేము బీన్ బ్యాగ్ సృష్టిస్తాము*

**కావాల్సిన మెటీరియల్**

పాత చీర లేదా మీకు నచ్చిన మూడు మీటర్ల ఫ్యాబ్రిక్ ముక్క
45 అంగుళాల వెడల్పు గల 3 మీటర్ల లైనింగ్ ఫ్యాబ్రిక్
చాక్ పీస్
కత్తెర
10 అంగుళాల జిప్పర్
ఉషా జనోమ్ జిప్పర్ ఫూట్
3 కిలోల బీన్ బ్యాగ్ ఫిల్లర్
మ్యాచింగ్ దారం
పిన్నులు

ఇక మొదలుపెడదాం

రైట్ సైడ్, రైట్ సైడ్ వైపు వచ్చేలా చీరని మడుచుకోవాలి. పొడవు, వెడల్పు ప్రకారం రెండూ ఇలాగే చేయండి. సులభంగా కట్ చేసుకునేలా మేం ఒక టెంప్లేట్ క్రియేట్ చేసాం. ఫ్యాబ్రిక్ పైన టెంప్లేట్ ని పెట్టండి. ఇక్కడ చూపినట్టుగా కింద, రైడ్ సైడ్ లని మడుచుకోవాలి. మడతలకి తగినట్టుగా టెంప్లేట్ ని అలైన్ చేసుకోవాలి.

బీడెడ్ పిన్నులను ఉపయోగించి టెంప్లేట్ ని పైన పెట్టి పిన్నులు పెట్టాలి. ఫ్యాబ్రిక్ పొరలన్నిటికీ పిన్ను గుచ్చుకునేలా చూసుకోవాలి. ఇవే టెంప్లేట్ కొలతలు. ఒక చాక్ పీస్ తీసుకుని చీర మీద టెంప్లేట్ ని ట్రేస్ చేసుకోవాలి. ఇప్పుడు టెంప్లేట్ ని తీసి ఒకపక్కన పెట్టుకోండి. కత్తెర తీసుకుని మార్క్ చేసుకున్న లైన్స్ మీద ఫ్యాబ్రిక్ ని కట్ చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు చేయి కదలకుండా స్థిరంగా ఉండాలి. కట్ చేసిన తర్వాత ఫ్యాబ్రిక్ ఇలా ఉండాలి. రైట్ సైడ్, రైట్ సైడ్ ఫేస్ చేస్తూ ఉండాలి.

ఇప్పుడు లైనింగ్ ఫ్యాబ్రిక్ విషయానికొద్దాం. శారీ ఫ్యాబ్రిక్ లాగే లైనింగ్ ని కట్ చేయాలి. ఇప్పుడు మన దగ్గర రెండు భిన్నమైన గుడ్డ ముక్కలున్నాయి. లైనింగ్ ఫ్యాబ్రిక్ మడతని తెరిచి, అందులో మడిచిన చీర గుడ్డని పెట్టాలి. ఈ వీడియోలో చూస్తున్నట్టుగా మనదగ్గర 4 వేర్వేరు పొరల ఫ్యాబ్రిక్ ఉంది.

ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ పొడవాటి పక్కలను పిన్ చేయాలి. ఫ్యాబ్రిక్ పొరలన్నిటి గుండా పిన్నులు వెళ్ళేలా చూసుకోవాలి. ఇదే విధంగా మరొక వైపు చేయాలి. ఇవే మన మొదటి కుట్ల వరుస అవుతుంది.



ఫ్యాబ్రిక్స్ ని ఇప్పుడు మీ ఉషా జనోమ్ వండర్ స్టిచ్ ప్లస్ కుట్టు మిషన్ దగ్గరకు తీసుకువెళ్లండి. ప్రెస్సర్ ఫుట్ కింద పెట్టి ఫ్యాబ్రిక్ ని అలైన్ చేయాలి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని A కి, అలాగ్ స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోవాలి. ఓపెన్ చేసి ఉన్నవైపు నుండి కుట్టటం మొదలుపెట్టాలి. కుట్లు గట్టిగా ఉండటానికి మొదట్లోనే రివర్స్ స్టిచ్ సెలక్టర్ని వాడటం మర్చిపోకండి. ఫ్యాబ్రిక్ నాలుగు పొరలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. అడుగున ఉన్న మడత వరకు ఫ్యాబ్రిక్ పొడవు అంతా కుట్టాలి. ప్రెస్సర్ ఫుట్ ని పైకెత్తి, దారాన్ని కట్ చేసుకోండి.






ఫ్యాబ్రిక్ కి ఇంకోవైపు కూడా ఇదే విధంగా చేయండి. అయితే ఫ్యాబ్రిక్ మొత్తం నాలుగు పొరలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి, చక్కగా పొడవు కుట్లు వేయడానికి చేతిని స్థిరంగా ఉంచుకోవాలి.






అంచులు చక్కగా కనబడేందుకు మనం ఇప్పుడు వాటికి జిగ్ జాగ్ చేయాలి. ప్రెసర్ ఫుట్ కింద కుట్టిన ఫ్యాబ్రిక్ ని పెట్టి అలైన్ చేసుకోవాలి. జిగ్ జాగ్ చేయడానికి ప్యాట్రర్న్ సెలక్టర్ని C కి, అలాగే స్టిచ్ లెంగ్త్ ని 3 కి సెలక్ట్ చేసుకోవాలి. టాప్ ఓపెనింగ్ దగ్గర్నుంచి మొదలుపెట్టి, మొత్తం పొడవు చివరి వరకు కుట్టుకోవాలి, అంటే బ్యాగ్ అడుగు భాగం వరకు కుట్టుకోవాలి. దారం కట్ చేసుకోవాలి. బ్యాగ్ ఇంకోవైపున కూడా ఇదే విధంగా జిగ్ జాగ్ చేయాలి. మీరు వేసిన కుట్లు ఈ విధంగా ఉండాలి.











ఇంక ఓపెన్ ఎండ్ విషయానికొద్దాం. ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా కుట్టిన సీమ్స్ ఒకదానితో ఒకటి మ్యాచ్ అయ్యే విధంగా ఫ్యాబ్రిక్ ని మడుచుకోవాలి. ఇక్కడ పిన్ పెట్టుకోవాలి, అలాగే ఓపెన్ ఎండ్స్ మొత్తం పెట్టుకోవాలి. ఇప్పుడు మొత్తం బీన్ బ్యాగ్ ని తల్లకిందులుగా తిప్పుకోవాలి. జిప్పర్ ని తీసుకోండి. జిప్పర్ మధ్యభాగాన్ని సీమ్ లైన్ మీద పెట్టుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా జిప్పర్ రెండు చివర్లని చాక్ పీస్ తో మార్క్ చేసుకోవాలి.







ఇప్పుడు మనం మార్క్ చేసిన పాయింట్స్ నుండి చివర వరకు కుట్టాలి. మధ్యలో భాగం ఓపెన్ గా ఉండేలా చూసుకోవాలి.






ప్రెస్సర్ ఫుట్ కింద ఫ్యాబ్రిక్ ని అలైన్ చేసుకోవాలి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని A కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోవాలి. మడతల నుండి సీమ్ వైపు కుట్టటం మొదలుపెట్టాలి. కుట్లు గట్టిగా కదలకుండా ఉండటానికి రివర్స్ స్టిచ్ సెలక్టర్ని ఉపయోగించాలి. జిప్పర్ మార్కింగ్ దగ్గర ఆపి, రివర్స్ స్టిచ్ వేసుకోవాలి. ఇదే విధంగా మరోవైపు కుట్టుకోవాలి. మార్క్ చేసిన  దగ్గర్నుంచి మడత వైపు కుట్టాలి.





అది అయ్యాక, కుట్టు వేసిన తర్వాత ఆదనంగా ఉన్న ఫ్యాబ్రిక్ ని తెరవండి. సీమ్ కచ్చు వెంట రెండు వైపులా జిగ్ జాగ్ కుట్లు వేయాలి. అప్పుడే ఆ కచ్చు అంచుల్లోంచి పోగులు ఊడకుండా ఉంటాయి. ప్రెస్సర్ ఫుట్ కింద పెట్టి ఫ్యాబ్రిక్ ఒక అంచుని అలైన్ చేసుకోండి, రైట్ సైడ్ మీవైపు ఉండాలి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని C కి, స్టిచ్ లెంగ్త్ ని 3 కి సెట్ చేసుకోవాలి. మడత నుండి మడత వరకు పూర్తిగా కుట్టటం మొదలుపెట్టుకోవాలి. ఇదేవిధమైన జిగ్ జాగ్ కుట్లను ఇంకోవైపు కూడా మడత నుండి మడత వరకు వేయాలి. కుట్టాక మీకుట్లు ఈ విధంగా ఉండాలి.






ఇప్పుడు జిప్పర్ ని ఎటాచ్ చేసుకుందాం. జిప్పర్ కోసం ఇందాక ఉంచిన ఖాళీని తెరవండి. జిప్పర్ ని తీసుకుని జిప్పర్ రైట్ సైడ్ ని ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ రైట్ సైడ్ వైపు ఉండేలా పెట్టుకోండి. జిప్పర్ బాటమ్ ని బాటమ్ కి, జిప్పర్ టాప్ ని ఫ్యాబ్రిక్ టాప్ పైన పెట్టి పిన్ను పెట్టుకోండి. జిప్పర్ ఒక వైపు ఓపెనింగ్ ఒకవైపుకి ఎటాచ్ అయ్యి ఉంటుంది, జిప్పర్ మరొకవైపు ఓపెనింగ్ మరొక వైపుకి ఎటాచ్ అయ్యి ఉంటుంది.

సాధారణ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి, ఉషా జనోమ్ జిప్పర్ ఫూట్ ని పెట్టుకోండి. జిప్ ని కొద్దిగా తెరిచి ఉంచుకోండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ప్రెస్సర్ ఫూట్ కింద జిప్పర్ ని అలైన్ చేసుకోండి. ప్యాట్రర్న్ సెలక్టర్ డయల్ ని A కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోండి. కుట్టటం మొదలుపెట్టి జిప్ చివరి వరకు కుట్టుకోవాలి. ఎక్స్ట్రా ఉన్న దారాన్ని కట్ చేసుకుని, ఇదేవిధంగా జిప్ కి మరొకవైపు ఇలాగే కుట్టుకోవాలి.

జిప్ కుట్టటం అయ్యింది. జిప్పర్ ఓపెనింగ్ తో బీన్ బ్యాగ్ ని తిప్పుకోండి. అందులో మీరు సులభంగా ఆన్ లైన్ లో కొన్న లేదా మీ దగ్గర్లో ఉన్న స్టోర్లో కొన్న బీన్స్ ని నింపుకోండి. ఇక జిప్ వేస్తే సరిపోతుంది.

మీ స్నేహితుల్ని కొందర్ని పిలిచి మీ కొత్త ఫర్నిచర్ పీస్ ని వారికి చూపించండి. మీ లివింగ్ రూం, బెడ్ రూం లేదా మీ స్టడీ రూంని కూడా మెరుగుపర్చుకోవచ్చు. బీన్ బ్యాక్ ప్రాజెక్ట్ కి మీకు ఈ డిఐవై (డూ ఇట్ యువర్ సెల్ఫ్) శారీ నచ్చి ఉంటుందని ఆశిస్తున్నాం.